# ప్రభుత్వం నిర్ణయించిన

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

## - ఎరువుల షాప్ నిర్వాహకులను ఆదేశించిన కలెక్టర్






**వర్ధన్నపేట/ఫిబ్రవరి 21(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని నల్లబెల్లి గ్రామ సొసైటీ ఎరువుల షాపు, జెడ్పీఎస్ఎస్ స్కూల్ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొసైటీ ఎరువుల షాపు ద్వారా విక్రయించే ఎరువులను ప్రభుత్వం కల్పించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎరువుల షాపు నిర్వాహకులతో చెప్పారు. సొసైటీ సమీపంలోని రైతులతో మాట్లాడుతూ ఎకరాకు ఎరువులు ఎన్ని బస్తాలు వేస్తారని రైతులను అడిగి తెలుసుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన రైతులు వారి ప్రశ్నకు సరైన సమాధానం అందించారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ నల్లబెల్లి గ్రామానికి చెందిన సొసైటీ ఆధ్వర్యంలో అనంతారం, చంద్రుతండా, ఆర్డీతండా, జగన్ తండా, కుమ్మరిగూడెం, తిమ్మాపురం, గుంటూరుపల్లి తదితర గ్రామాలు ఉంటాయన్నారు. ఈ గ్రామాలకు చెందిన రైతులంతా నల్లబెల్లి సొసైటీ ఆధ్వర్యంలోని ఎరువులను కొనుగోలు చేస్తారని తెలిపారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన ఎరువుల సొసైటీ గోదాములు సుమారుగా ఒక 60 సంవత్సరాల చరిత్ర గల నిర్మాణమని చెప్పారు. అలాంటి సొసైటీ గోదాం ఉప్పరపల్లి గ్రామానికి బదిలీ చేస్తున్నట్లు ప్రచారం జరిగిందని కలెక్టర్ తో చెప్పారు. ఎలాంటి ప్రచారాలను నమ్మరాదన్నారు. నల్లబెల్లి గ్రామంలోని సొసైటీని మరొకరికి బదిలీ చేసే అవకాశం లేదన్నారు. గతంలో ఏ విధంగానైతే నల్లబెల్లి గ్రామానికి చెందిన సొసైటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల రైతులు ఎరువులు విత్తనాల కోసం ఎలా వ్యవహరించేవారో అదే కొనసాగుతుందని బదులిచ్చారు. దీంతో రైతుల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు జిల్లాలో టాప్ ర్యాంకు తీసుకురావాలని ఉపాధ్యాయులతో చెప్పారు. పదవ తరగతి అంటే విద్యార్థికి ప్రధానమైన అవకాశంగా విద్యార్థులు భావించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, 6 ,7, 8, 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. వారి వెంట రైతులు తదితరులు ఉన్నారు.